


తల్లావఝ్ఝుల పతంజలి

భూమికి బాకీ ఉన్నట్టుగా ఉదయం నుంచీ సన్నగా తుంపర. ఒళ్ళు మండినట్టు ఒక్కసారి బాదీ వదిలిపోతే బాగుండును. జల్లు. గొడుగు పుట్టలేక పోయినా ఒకటే. చిరిగిపోయిన గొడుగు ఎన్నిసార్లని కుట్టించడం? కొత్త గొడుగు కొనాలంటే దానికి మళ్ళీ ఓ ఆస్తి తక్కువకాకుండావదులుకోవాలి. అయినా అకాలంలో ఈ జల్లేవిటీ, దౌర్భాగ్యం కాకపోతే. ఛా... అనుకున్నాడ నరసింహం.

అతనున్నది అతని స్వంత ఇంటి వరాండా చివరన. పై స్వగతానికి కారణం అప్పుడే పలకరించిపోయిన జల్లు. ఒక్క జల్లు అతనిమధ్య తరగతి జీవితం కుప్ప వేసిన అసంతృప్తినంతటినీ వెలికి తీసింది. చల్లటిగాలి వానజల్లులకి తడిసి మరీ చల్లగా అతని అర్ధనగ్నంగా ఉన్న ఛాతీని తాకింది. మరోసారి తిట్టుకుని తువ్వాలు బాగా కప్పుకుని తేరిపార చూశాడు నరసింహం. మళ్ళీ జల్లు వచ్చిపడింది. దాంతో మరి నరసింహం ఉండబట్టలేక లోపలికొచ్చి గదిలోకి దారితీశాడు.

గుమ్మందగ్గిర గడపకి అవతలగా ఓ పాత ఆకారం కోల్పోయిన కంచుగిన్నె, ద్వారబంధంమీదుగా సంగీత శబ్దంతో జారిపడే జలబిందువుల్ని భద్రంగా దాచుకుంటోంది గుండెలో. కొంచెం భద్ర హృదయమేమో అడుగునుంచీ మరో చిన్న కాలవగా ఎటో వెళ్ళిపోతోంది నీరు. నిజానికి నరసింహానికి వచ్చిన కోపానికి ఆ వృద్ధగృహం ధ్వంసధూళి కూడా కనబడేదీ కాదు. ఒక్క ఆ గది వల్ల తప్ప, కాలితో ఒక్క తన్ను తన్నాడతను. గిన్నె గింగుర్లుపెడుతూ గోడకు తల బాదుకుంది. ఆ ఊపులోనే లోపలికి కేకేశాడు నరసింహం.

"ఏవే, కొంపలో ఇంతకన్న మంచి గిన్నె లేదూ? కింద నీళ్ళు కారి తగలడుతుంటే నీకు కనుపించడం లేదా?"

"ఉంది. దాంతోనే అన్నం వారుస్తున్నాను."

చాలా శాంతంగా లోపలనుంచి జవాబు వినిపించింది. మారు మాట్లాడ లేదు నరసింహం. తన వేపునుంచీ ఎటువంటి సమాధానం ఏ పరిస్థితుల్లో వచ్చినా తన అసమర్ధతమీద చిన్న ఉపన్యాసం వంటింటి ప్రాంతంనుంచి ప్రతిధ్వనిస్తుంది. లోపలికి అడుగు పెట్టబోయి గిన్నె తీసుకొచ్చి యధాస్థానంలో పెట్టాడు నరసింహం.

మంచంమీద కూచోబోతూ గోడ వేపు చూశాడతను. గోడమీదుగా కన్నీటిచారికలానీళ్ళుజారుతూపంచాంగం వీపుని తడిపేస్తున్నాయి. నిజంగా నరసింహానికి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. అసలతనికి వర్షాకాలం అన్నా, వర్షం అన్నా తగని కోపం. ఆ మాటకొస్తే భయం. ప్రతివెధవ తుంపరా ఇంటినిండా తన అసమర్ధతని కన్నీటి రూపంలో వెల్లడిచేస్తుంది.

ఇంటి కప్పు వెయ్యి "కళ్ళతో" నరసింహం జీవితాన్ని క్రూరంగా వీక్షిస్తూంటుంది. అతనుచేసిన పొరపాటల్లా ఏవీ లేదు. పెంకు మార్పించలేకపోయాడంతే. పంచాంగం ముందు నిలబడి గుండ్రంగా గీతగీస్తున్న ఆ తేదీవేపు చూశాడు నరసింహం. ఇంకా రెండురోజులుంది. అలా పంచాంగం ముందు దీనంగానిలబడి ఎన్నిసార్లు ఆ తేదీవేపు చూశాడో చెప్పడం కష్టమే.

మరి చూడలేకపోయాడతను. బాధగా మంచంమీద వెల్లకిలా పడుకుని కళ్ళు మూసుకున్నాడు నరసింహం. హఠాత్తుగా అతని మనసులో ఉప్పెనలాగ బాధ పుట్టుకొచ్చింది. తన గది. తన సొంతగది. ఇంక రెండురోజుల్లో తనది కాకుండా పోతుంది. ఆ అలమరలో పితామహుల కాలంనుంచీ వస్తూ జీవితం చాలిస్తుందన్న భయంతో తను దాచిన భాగవతం అక్కడ కన్పడదు. తనీగదిలో ప్రశాంతంగా శతాబ్దాలకిందటి ఎల్లోరా గుహల్లో బౌద్ధ భిక్షువుల్లా పడుకోడానికి వీలుండదు. అర్ధాంగి కాబట్టి దానికి శరీరం అర్పించాడు; మనసూను. కానీ ఈ గది తాలూకు యావత్తు హక్కూ తనే మిగుల్చుకున్నాడు. తన మధ్యతరగతి జీవితం ఐదు దశాబ్దాలపైగా ఈ గదిలోనే గడుపుకొస్తున్నాడు.

యువకుడిగా తాలూకా కచేరీలో ఉద్యోగానికి వేచివున్నరోజుల్లో గుమాస్తాగిరిలో వచ్చి చేరమని కాగితం వచ్చింది, ఈ గదిలో ఉండగానే. నిజానికి కారణాంతరాలవల్ల ఉద్యోగం ఊడిందని తాఖీదుకూడా వచ్చింది ఈగదిలో ఉండగానే. కానీ నరసింహం మనసు ఇది తట్టుకోలేదు. బేరీజువేసి చూస్తే ఎన్నో శుభవార్తలు ఈ గదిలో ప్రతిధ్వనించాయే గానీ మరోలాటివి కావు. పెద్దవాడి

...మే. పరీక్షాఫలితాలు, ఏ గదిలో ...డు? అది కళ్ళజోడు, వెతుక్కునే ...పలే వరుగున గదిలోకివచ్చి తలుపే సుకు మరీ చూడలేదూ? మరి వాడి ఉద్యోగం మాటేమిటి? ఇక్కడే కూచో పెట్టి ఆ అమ్మవారి కాలెండరువేపు మొహంపెట్టి రాయించాడు దరఖాస్తు. ఎవడికోసం వస్తుంది ఉద్యోగం? అయినా అమ్మవారి విషయంలో రాధ ఎందుకో భేదాభిప్రాయం పెంచుకుంది.

ఆ విషయంలో మాత్రం నరసింహం ఆమె నెప్పటికీ క్షమించలేదు. అమ్మవారికి ఎవత్తో పేరున్న సినిమాతార పోలిక ఉన్నా యంటుంది రాధ. అప్రాచ్యం నోరు ముయ్యమంటాడు నరసింహం. కాని దానికేనా బుద్ధి ఉందంటే అదీలేదు. ఇ రూపోగై తన పిచ్చి నవ్వడవా? ఆ విషయం ... భార్యతో చాలా తీవ్రంగా పోట్లాడి రెండు రోజులు మాట్లాడలేదు. ఆ ... మొహం కనిపిస్తే నరసింహానికి అమ్మవారి పోలికలున్న తారని చూసినంత కోపం, ఒళ్ళు మంట వచ్చేది. ఒక్క ఈ గదిలో ఉంటే తప్ప. విప్ల మార్క్సిహో ... సలు తనాగదిలో సుఖంగా ... కడం దాని కిష్టంలేదు. ఎప్పుడూ ఆ ము... తలుపేసుకుని ఆ పడకేవిటుంటుంది.

"ఏవిటి నాన్నా నీ పిచ్చి? ఏవుంది గదిలో?" అంటుంది రాధ. వాడు సరే సరి. తన్ని వదిలేశాట్ట. ఫూల్. ఈ నడి వయస్సులో, ఇంత సుఖంగా మానసికంగా కుంగిపోకుండా తను బతుకుతున్నాడంటే కారణం ఏవిటి? వాడు పంపే ముష్టి డబ్బులా? దాని మహా పాతివ్రత్యమా? కేవలం ఈ గదిలో దొరికే ఆశ్రమ ప్రశాంతి!

"రాధ కనిపించదేవే?" సగం అన్నం తింటూ అడిగాడు నరసింహం. నేతిగిన్నె కోసం చెయ్యిచాస్తూ ఆమె అంది: "జాని


మీరు ప్రారంభించారా

RP
ACCOUNT

# ది ఇండియన్ బ్యాంకు లిమిటెడ్ తో?

లేకపోతే బ్యాంకు దగ్గరలోనేఉన్న మా బ్రాంచికువెళ్ళి ప్రత్యేకమైన ఈ స్కీముయొక్క లాభాన్ని పొందండి.
సంపాదిస్తున్నప్పుడే పొదుపు చేయండి. రిటైరు అయినప్పుడు హాయిగా ఉండవచ్చు.
మీ పిల్లల చదువులకోసం ఇప్పుడే పొదుపు చేయండి.
మీ ఇష్టప్రకారంగా పొదుపు చేయవచ్చు. రు. 10 నుండి 100 లు లేక 1000 లు లేక 10 రూపాయలకు ఎన్ని రెట్లయిన నిలవ చేయండి. అది పెరుగుతుంటే చూస్తూ గర్వపడతారు.
నెలకు రు. 100 లు చొ॥న 60 నెలలు డిపాజిట్టు చేసి నెలకు రు. 137 లు చొ॥న 60 నెలలు వాడుకోండి.
నెలకు రు. 100 లు చొ॥న 84 నెలలు డిపాజిట్టు చేసి నెలకు రు. 155 లు చొ॥న 84 నెలలు వాడుకోండి.
నెలకు రు. 100 లు చొ॥న 120 నెలలు డిపాజిట్టుచేసి నెలకు రు. 186 లు చొ॥న 120 నెలలు వాడుకోండి!

THE INDIAN BANK LTD. ESTD. 1907

The Indian Bank Ltd., Madras-1

"The Old Lady Of North Beach Road"
is at your service through its 221 branches

G. Lakshminarayanan
Chairman

ELEGANT

కమ్మ ఎందుకో పిలిచింది. ఇప్పుడే వస్తా వంటూ వెళ్ళింది మరి?'

'నీకు ఎన్నిసార్లు చెప్పినా బుద్ధి రాదేం? ఆ పక్క ఇంటోనేగదా పరు తగలడ్డాడు. మొన్నేగదా గొడవ జరిగింది. దాన్నెందుకు పంపాలి ఒంటరిగా?' ఉన్నట్టుండి మండిపడ్డాడతను.

'నేనేం దాన్ని ఆయనింటికి పంపలేదు. అయినా యేదో గొడవ జరిగిందని దాన్నింక గుమ్మం దాటద్దంటారా యేం ఖర్మ!'

'అంతే. ఏడవండి. అంత సరదాగా ఉంటే వాడింటికే వెళ్ళమను.

'ఇలా నోరు పారేసుకుంటారేగానీ ఎలూరువాళ్ళ సంబంధం నిశ్చయించమంటే మీరు విన్నారా? దానికింకా పెళ్ళిచేసి పంపడం మీకు ఇష్టం లేనట్టుంది.'

'అహా. సుఖంగా ఉంది. నేనేం చేతులు కట్టుకుని కూచున్నాననుకున్నావా? మూడువేలయినా లేందే నా మొహం చూడనని కబురంపారు తెలిసిందా?'

'పోనీ మళ్ళీ ఓ కార్డు ముక్కయినా రాయకూడదూ?'

'అదీ ఏడిశాంగా. ఇంకా జవాబు రాందే. నేనేం చెయ్యను?'

మజ్జిగ పోయించుకుంటూ సాలోచనగా మళ్ళీ అతనే అన్నాడు.

'బంగారంలాటి ఇల్లు దీని పెళ్ళిపేరు చెప్పి అమ్ముతానన్నేదాకా నువ్వు నిద్రపోనిచ్చావా తిండి తిననిచ్చావా?'

'అవును. ఆ పాడు గదిలో కాళ్ళు పారచాపుకు పడుకునే పిల్లకిన్నాళ్ళూ పెళ్లి చెయ్యకుండా కూచున్నారు ఇంకా ఎన్నాళ్ళు కూచుంటారో కూచోండి. రేపొద్దున్న నలుగురూ నా మొహం మొత్తితే ఏమయ్యో గుయ్యో చూసుకుంటే ఇటు మీపీడా, అందరి పీడా వదులుతుంది.'

మజ్జిగా అన్నం తాలూకు ఆఖరి ముద్దతోపాటు ఆమె ఆత్మహత్యకు సంబంధించిన కారణ పరంపరని కూడా మింగి దిగ్గున లేచాడు నరసింహం. చెయ్యి కడుక్కొని, తువాలుతో తుడుచుకుంటూ మళ్ళీ అతనే అన్నాడు; మరీ ఉండబట్టలేక.

'అలా అఘోరిస్తావుగానీ ఈ కొంప కాస్తా అమ్మితే ఏ చెట్టుకిందో బతకాలనే జ్ఞానం నీకేవేనా ఉందా? నీ కుమారుడు పంపే చిల్లర డబ్బుల్తో నీ శుక్రవార పూజలే గడవవు. అయినా నువ్వా పూజలే మానకుంటావో నాతో కాపరవే మానుకుంటావో తేల్చుకుని త్వరగా చెప్పు.'

'అవ్వ అవ్వ. ఆ పూజలన్నీ సరిగా ఉండబట్టే ఈ నాటికేనా దానికి సంబంధం కుదిరిపడుతోంది. మీరిలాగే ఆ గది వేళాడుతూ ఉంటే అయినట్టే. ఇదో, ఆఖరిసారిగా చెప్తున్నాను. ఇల్లుగాని కారణాన అమ్మడం మానుకున్నా నేను నిజంగా విషం మింగుతాను తెలిసిందా?'

'నువ్వు కాపరం చేస్తూనే చంపుతున్నావు నన్ను. ఇంకా విషంకాస్తా తాగి నా ప్రాణాలు మరీ తీద్దువుగాని. అవును, నీ సుపుత్రుడు ఉత్తరం యేం అఘోరించాడో విన్నావా?'

'ఏవిటుట? మీ కంటే వాడే కాస్త నయం.

'ఏం? కొంపా గోడూ త్వరగా అమ్ముతున్నాడనా?– ఆయనగారట ఎక్కడో రెండువేలు తెస్తాట్ట పెళ్ళి ఖర్చులూ, ఆయనగారు వెలగపెట్టిన నానాకాలం చదువులకి చేసిన అప్పులూ, అన్నీ ఇల్లుఅమ్మి సగం బాంకులో పారేసి





నిగనిగలాడే కురుల రహస్యం...

# కేశవర్ధిని




♦ హాజరుగా వాడటానికి

కేశవర్ధిని రెడీ మిక్స్‌డ్ హెయిర్ ఆయిల్

♦ శిరోజాల సువాసనకు

కేశవర్ధిని షాంపూ.

తయారుచేయువారు :

**Kesavardhini Products,**
**Madras-14**


మేదో తీరుస్తాట్ట. ఔనంటావా భస్తావా అంటాడు."

"ఎంగిలి తొక్కుతూ ఏవిటా చిందులాటా? వాడికి నేనే రాసి యేస్తున్నానండి. మీరు మాట్లాడకుండా ఊరుకుంటే నాకంతేచాలు. వెళ్లింక మీ గదిలో పడుకోండి."

తన ఆత్మలో ఆత్మగా, శరీరంలో ప్రతి రక్త అణువులోనూ జీర్ణించుకుపోయిన తన గదిని ఇత క్రూరంగా అవమానించడం దాన్ని అతను భరించడం కొంచెం కష్టంగా తోచి విసురుగా లోపలికి వెళ్లిపోయాడు నరసింహం. వక్కపొడి నోట్లో పోసుకుని మంచంమీద వెల్లకిలా పడుకుని కళ్ళు మూసుకున్నాడతను.

సుమారు పది రోజులకితం నరసింహం ప్రశాంతజీవితంలో (?) చిన్న కలకలం బయలుదేరింది. తనకి అసలే లాయర్లంటే సదభిప్రాయం లేదు. న్యాయవాదులు న్యాయంకోసం అనవడం మానుకున్నారని అతనికి గట్టి నమ్మకం. లేకపోతే సుక్షేత్రమైన అయిదెకరాల మాగాణి అన్నగారి కెలా దక్కుతుంది, లాయర్ల వల్ల కాకపోతే? ఉన్నది ఎదురుగా లాయరు. ఓ రోజు ఉదయమే ఆవిడగారు గదులోకి గెంతుతూ వచ్చి మొహంమీద ఓ కాయితం విసిరింది. ఒళ్ళు మండి కాయితంతీసి చూశాడామెవేపు. ఉత్తరం చదవమని ఆమె శాపనార్థాలు పెట్టింతరవాత చదివాడు నరసింహం. ఆ ఉత్తరం సారాంశం ఒకటే! జీవితంలో మొదటిసారిగా ప్రేమించానని, మొదటిసారిగా తన్ని వరండాలో చూసినప్పుడే అతను మనసిచ్చాడనీ, తనతో ఒక్కసారేనా మాట్లాడి సినిమాకి పిలుచుకుని రాకపోతే నాలుగుసార్లు ఫెయిలవుతూ చీ పోతున్న బియ్యేస్సీ ఈ సారికూడా పోతుందనీ, నిజంగా తనని ప్రేమించినట్టయితే సాయంత్రం కేవలం మల్లెపూలే పెట్టుకుని వరండాలో కనిపించమనీను.

"అయితే పూలు పెట్టుకుందిటే!"

"అవ్వ. ఏం మాటలండీ అవి? ఆ వెధవకి ఎంత కొవ్వెక్కితే ఈ పాడురాతలు రాస్తాడు? ఆ తండ్రి చచ్చినాడు కూడా అటువంటివాడేనట మరి. అయినా వాణ్ణి అని ఏం లాభం? మీ రెప్పుడేనా దాన్ని పల్లెత్తు మాటన్నారా? మీరంటే దానికి గడ్డిపోచంత విలువేనా లేదు. నా కొంప ఇద్దరూ కలిసి ముంచుతున్నారు."

"ఇంతకీ ఇది నీ చేతి కెలావచ్చిందే?"

"ఈ మహాతల్లి రహస్యంగా చదవేదుస్తుంటే లాక్కున్నాను. పైగా తనేవీ ఎరగదట. ఒక్కమాట చెప్పండి. మర్యాదగా మూరు ఆ గదిలోంచి బయటపడి సంబంధాలు వెతుకుతారా, నన్నే నుయ్యో గొయ్యో చూసుకోమంటారా?"

అంత పరిస్థితిలోనూ నరసింహానికి భార్య ఆత్మహత్యకీ, అమ్మాయి పెళ్లికీ తన గదికీ ఉన్న సంబంధం యేవిటో సరిగా బోధపడలేదు. ప్రశ్నార్థకంగా చూశాడో యేమో.

"అలా చూస్తారేవండీ. దాన్ని ఒళ్ళు వాతలెయ్యక?"


"ఓసే రాధీ."


గావుకేక పెట్టి మంచంమీంచి కిందకి దూకాడు నరసింహం. తరువాతి పదిహేను నిముషాల్లో అతగాడు చేసిన విలయనృత్యానికీ, తదనుగుణంగా వాడిన భాషకీ ప్రత్యేకించి అర్థం చెప్పడం అసంభవం.

రాధకి ఉత్తరం రాసిన వ్యక్తిపేరు శేఖరం. కారణాంతరాలవల బియ్యేస్సీ చాలాసార్లు చదివాడు మరి. చాలామంది కాలేజీ కుర్రాళ్ళలాగే సినీమాలగురించీ, ఆడవాళ్ళగురించీ అనర్గళంగా మాట్లాడ్డం, అతని హాబీ. ప్రపంచంలోఉన్న అమ్మాయిలందర్నీ సమదృష్టితో చూడ్డం, అమ్మాయిలకి ప్రత్యేకమైన వ్యక్తిత్వం ఒకటి ఉంటుందని మర్చిపోవడం అతని జీవితంలో ప్రధానాంశాలు. గత కొన్ని నెలలుగా అతగాడు పడిన శ్రమకి ప్రతిఫలం ఉత్తరం రాసినరోజు రాధ నవ్విన చిరునవ్వు. దాంతో అతనికి అమ్మాయిల గురించిన ఆలోచనలు మరికొంచెం గట్టిపడి ఉత్తరం రాశాడు. ఎలా పంపాడో మరి? నరసింహం నృత్యం అయిన తరువాత రాధకి ఏడుపురాలేదు. కోపం వచ్చింది. ఆ కోపంలో సాయంకాలం

మల్లెపూలు పెట్టుకుందావనే నిశ్చయా ద్కొడావచ్చి ఎందుకో మానుకుందా. నాన్న ఒట్టి పిచ్చివాడు. ఉత్తరం రా ఏం! కాలేజీలో చదివే అమ్మాయి ఉత్తరాలు చదువుకోడం తప్పదని సరో చెప్పలే! శేఖరం బాగానే వుంటాడ చుట్టూ ఎంతమంది స్నేహితులున గట్టిగా ఏదో ఇంగ్లీషు మాట్లాడుతాడ తనకి వినబడాలని. పదిసార్లు అటు ఇటూ తిరుగుతాడు. నిజానికి ఒక్కసా ప్రేమిస్తే వచ్చిన నష్టమేమిటో అర్థ కాలేదు రాధకి. రోజులు మారిపోతున యని నాన్నకి తెలియదు. ఇప్పుడు కాలేజీ కుర్రాళ్ళందరూ ప్రేమిస్తున్నా రట. నాన్నెందుకు తిట్టాలి!

మొత్తానికి ఏమయినా ప్రేమలేఖతో సహా నరసింహం ముష్పాతిక చచ్చి పోయి ప్లీడరుగారి సముఖంలో నిల బడ్డాడు. కొడుకు ప్రేమలేఖ చదివింతరు వాత ఏవనాలో అర్థంగాక, నరసింహాన్ని సముదాయించి, అమ్మాయికి త్వరగా పెళ్ళి చెయ్యమని సలహాయిచ్చాడాయన. అమ్మాయిలు ప్రేమనుగురించి తెలుసుకోక ముందే పెళ్ళిచెయ్యాలిట. ఇంటికొచ్చి




రాధని మరోసారి చీవాట్లుపెట్టి ఊరు కున్నాడు నరసింహం. వెళ్ళి గదిలో విశ్రాంతి తీసుకున్నాడు.

గడిచిన ఈ పదిరోజుల్లో రాధ ప్రేమ అన్నగారివరకూ పొంగింది. వెంటనే నర సింహం ఆసమర్థతగురించీ, రాధప్రేమ గురించీ, అమ్మ పాతివ్రత్యంమీదా పెద్ద ఉత్తరం రాస్తూ రాధకి పెళ్ళిచెయ్యటం తప్ప మరో గత్యంతరం లేదని సూచించా డతను. తల బద్దలైపోయిందతనికి. నర సింహానికి నూనూగు మీసాలు వచ్చిన రోజుల్లో నాన్నగారింట్లో ఓ రోజురాత్రి భార్య ఛాందసపు సౌందర్యాన్ని కిరస నాయిలు దీపం వెలుగులో చూసినప్పుడు తనమీద ఇలా ఎప్పటికేనా నోరు పారేసుకుంటుందని ఊహించాడా! కాని ప్రసాదం పుట్టింతరవాత, పాదాలు మావ గార్ని పోలి అసహ్యంగా ఉన్నాయన్న ప్పటినుంచీ భార్య శోభనంనాటి పెళ్ళాం కాదని నిశ్చయమైపోయిందతనికి. తర వాత అతనెదుర్కొన్న అనేకసమస్యలనీ, భార్య రాద్ధాంతాలనీ ఆధ్యాత్మికదృష్టితో చూసి ప్రపంచం మొహంమీద ధళ్ళున తలుపేసి తనగదిలో ఉండిపోయాడు. సుఖానికీ, సంతృప్తికీ నిర్వచనం చెప్పడం కష్టం. అయినా తనగదిలో తనుహాయిగా ఉంటే దానికెందుకు! పెళ్ళులు రాలు తున్న ఆ గోడల్లో, చిల్లులుపడ్డ కప్పుతో, మొత్తానికా గదిలో వింతచైతన్యం కనిపి స్తుందతనికి. ఆ చైతన్యం తరంగాలుగా అతని శరీరంలోకీ, మనసులోకీ చొరబడి గిలిగింతలు పెట్టి గందరగోళ పరుస్తుంది. ఆ సుఖం, తృప్తీ, ప్రశాంతీ ఆ గదిలో గాలిలో కలిసిఉన్నాయో లేక అతనే వాటి నాగదిలో చూస్తున్నాడో చెప్పటం కష్టం.

* * *

కళ్ళు తెరచి చూశాడతను. ఒత్తిగిల్లి గోడమీదనున్న కాలెండరువేపు మళ్ళీ చూశాడు. ఝల్లుమంది గుండె. విసుగ్గా లేచి బయటికి నడిచి వరండాలో నిల బడ్డాడు నరసింహం. వర్షం తగ్గిపోయింది. ఆకాశంనిండా దూరంగా పారిపోతున్న అర్ధ్రమేఘాలే. ఈ దౌర్భాగ్యం అంతా

వెధవ ఉత్తరంతో ఆరంభం అయింది. తిని కూచోలేక ఉత్తరం రాయడం, దానికి అది చేసిన ఆర్భాటం, మళ్ళీ ఆయనగారి ఉత్తరం... ఛ. ఛ. ఒంటిమీద పచ్చ ఖాస్వరం పూసుకున్నట్టయింది. మళ్ళీ విసురుగా లోపలికి పరిగెత్తాడతను.

మర్నాడు నరసింహం స్నేహితుడు ఊడిపడ్డాడు. ఆ సాయంకాలం ముహూర్తం బావుందనీ వేరే ఇంట్లోకి సామకః మారడం బావుంటుందనీ అన్నాడతను. నరసింహం పల్లేరు కాయలమీద కూచున్నట్టు బాధపడ్డాడు. అతని భార్య వెంటనే సామాన్లు సర్దడానికి లోపలికి వెళ్ళిపోయింది. రహస్యంగా, ఇల్లు అమ్మడంకన్న మరో గత్యంతరం లేదేవిటన్నాడు నరసింహం. డబ్బు పుచ్చుకున్న తరువాత ఈ వెర్రివెధవని వికటాట్టహాసం చేశాడు కుటుంబరావు. సాయంకాలం సమీపిస్తూండగానే నరసింహం శరీరంలో ఒణుకు పుట్టుకొచ్చింది. మధ్యాహ్నం రెండు మెతుకులేనా తినలేదు, భార్య విషం మింగుతానన్నా సరే. రాధని పిలిచి మళ్ళీ మొహం వాచేటట్టు చివాట్లు పెట్టేడు. తలుపేసుకుని మంచంమీద వాలాడతను.

ఎందుకో కళ్ళు చెమర్చాయి నరసింహానికి. వెధవ జీవితం. యాభై ఏళ్ళు బతికినా ఎలా బతకాలో తెలీని తనని తాను మనసారా తిట్టుకున్నాడు. ప్రపంచాన్ని, దరుగార్ని శపించాడు. సరిగా కొత్త (అద్దె) ఇంట్లో పాలుపొంగించే వేళకి నరసింహానికి కొద్దిగా ఒళ్ళు వెచ్చబడింది. భార్య నోరు నొక్కుకుంది. రాధ నవ్వుకుంది. కుటుంబరావు నివ్వెరపోయాడు. భర్త ఈ అర్ధంగాని స్థితిలో ఉండడంచేతా, అతని ప్రయోజకత్వంమీద సహజంగా ఉన్న అపనమ్మకంవల్లా, ఇంకా రావలసిన డబ్బుకి సంబంధించిన లావాదేవీలన్నీ కుటుంబరావుమీద వేసిందామె. మరో రెండు రోజులు ఎలా గడిచాయో నరసింహానికి తెలియనే తెలియదు. మళ్ళీ పూర్తిగా జాగ్రదవస్థలోకి రాగానే కొత్త చాపమీద బోర్లా పడుకుని తనఉనికిని గమనించాడు నరసింహం. ఆ సాయంకాలానికి జ్వరం కొంచెం తగ్గిందతనికి. పైగా ఉదయం రెండు మూడు సార్లు పలవరించాట్ట కూడాను. భార్య ఇంకా ఇల్లు సర్దడంలో మునిగిపోయి ఉంటె, ఆమెతో మరి జీవితంలో మాట్లాడకూడదని, రాధ పెళ్ళిగొడవ ఒదుల్చుకుని వీలయితే సన్యసించాలనీ మరోసారి అనుకున్నాడు నరసింహం. కసి తీరక దిండుని పిడికిలి బిగించి బాది, మంచినీళ్ళు పట్రమ్మని ఓ గావుకేక పెట్టాడతను. రాత్రి సరిగా భోజనం చెయ్యలేకపోయాడు నరసింహం. పెదవి విప్పితే మండిపడ్డం చూసి, భార్య పాతిక సంవత్సరాల తరువాత మొదటిసారిగా అతనికి నిశ్శబ్దంగా


దీపావళి శుభాకాంక్షలు

# శ్రీ లక్ష్మి ఎంటర్ ప్రైజెస్

కాశేశ్వరరావు రోడ్డు గవర్నరుపేట **విజయవాడ - 2.**

లైన్, హాఫ్‌టోన్ మరియు కలర్ ప్రాసెస్ బ్లాక్సు

తయారుచేసి సకాలములో అందజేయగలము.

**ఈ పత్రికలో వేసిన బ్లాక్సు మాచే తయారు చేయబడినవే.**

వడ్డించింది. మజ్జిగ పోసుకోవడం మ
పోయి, లేచివెళ్లి చాపమీద బోర్లా ప
కున్నాడు నరసింహం. ఒళ్ళంతా స్వే
కమ్ముకుంది. కసిగా నేలమీద కాలి
తన్నాడు. పళ్లు గిట్టకరిచి నిశ్శబ్దంగా
ఎవర్నో శపించాడు. కళ్ళమ్మట నీళ
కారుతూనే ఉన్నాయి.

♦ ♦ ♦

నరసింహం ఇల్లు కొన్నాయన ర
అ-స్తమించగానే బ్రిటిషువారి ఊడిగ
మంచి ఒళ్ళు దులుపుకుని, ఏవేవో తన ప్రజలకి అర్థంగాని వ్యాపారాలు చేసి డబ్బు కూడపెట్టాడు అంతో ఇంతో. అయినా ఇంకా మిలటరీ వాసనలు పూర్తిగా పోలేదాయన దగ్గిర్నుంచి.

రాత్రి పదకొండు దాటిం తరువాత ఆఖరి చుట్ట అవతల పారేసి వరండాలో మేను వాల్చాడాయన. లోపలి బ్రిటిషు వారి గడియారం అరగంట మోగింది. మాగన్నుగా నిద్రపట్టిం దాయనికి. పది నిముషాలు గడవకముందే చటుక్కున ఎందుకో మెళకువవచ్చి బద్ధకంగా కళ్ళు విప్పి చూశాడతను. చీకటికి అలవడుతున్న అతని కళ్ళకి ఎవరో అప్పుడే గభీమని గోడదూకడం, మెల్లిగా వరండాలోకి నడవడం, గది కిటికీదగ్గర నుంచుని లోపలికి చూడ్డం కనిపించింది. పాతబడిపోయిన ఆయన శౌర్యం హఠాత్తుగా పరవళ్ళు తొక్కింది. చేతి కందుబాటులో ఉన్న వంకీకర్ర అవతలి వ్యక్తి బట్టతల మీద ఫెటీమంది. గావుకేక పెట్టాడతను. వారం రోజుల తరవాత ప్రభుత్వ మానసిక వైద్యాలయంలో కళ్ళు తెరిచాడు నరసింహం.

□□□

సుచిత్ర మాసపత్రిక

పాఠకులకు
ప్రకటన కర్తలకు
ఏజెంట్లకు
ఇతర
శ్రేయోభిలాషులకు

దీపావళి శుభాకాంక్షలు